
# డిసిసిబి, పాక్స్ పదవీకాలం పొడిగింపు

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



హైదరాబాద్/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల (పాక్స్) పాలకవర్గాల పదవీకాలన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు డిసిసిబి చైర్మన్లు సత్తయ్య, రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోజా రెడ్డి, వేంకటేశ్వర రావు టీజీ క్యాబ్ ఎండీ గోపి ఐఏఎస్ తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకరాలకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని తెలిపారు.

# షాట్ సర్క్యూట్ తో ఇళ్లు దగ్ధం

**- లక్ష రూపాయల ఆర్థిక నష్టం**

**- ఆర్థిక సహాయం కోసం బాధితుల ఎదురుచూపు**



వర్ధన్నపేట/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన పొన్నం పరశురాములు ఇళ్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. శుక్రవారం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ అయ్యి ప్రమాదం సంభవించినట్లు ఆరోపిస్తున్నారు. జరిగిన ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు నష్టం జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో నిల్వ ఉంచిన క్వింటా బియ్యం, వరిధాన్యం, మహిళా సంఘంలో ఇటీవల తీసుకువచ్చిన లోన్ డబ్బులు నగదు 65,000 రూపాయలు ప్రమాదంలో ధ్వంసమైనట్లు చెబుతున్నారు. జరిగిన నష్టానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, వారిని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నియోజకవర్గ ప్రజలపై దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



రాయపర్తి, ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త):దుర్గమ్మ తల్లి ఆశీస్సులు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ, మారమ్మ తల్లి ఉత్సవాలలో నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవ భక్తిని కలిగి ఉండాలన్నారు. గ్రామ దేవతలకు పూజించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సమ్మయ్య, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, గబ్బెట బాబు, ఉలెంగుల యాదగిరి, ఉల్లెంగుల నర్సయ్య, లేతకుల యాదవ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిది



రాయపర్తి, ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిదని బీజేవైఎం నాయకులు రాపాక ప్రశాంత్ అన్నారు. పుల్వామలో అమరులైన అమరవీరుల చిత్ర పటానికి శుక్రవారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాపాక ప్రశాంత్ మాట్లాడుతూ 2019లో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళుతున్న భారత సైనికులపై పుల్వామ వద్ద పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర మూకలు దొంగచాటుగా బాంబు దాడులకు ఫాల్పడి 20మందిని పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిదని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరేలా ప్రతీ భారతీయుడు వారికి నివాళులు అర్పించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ పుల్వామ దాడికి పాల్పడిన ఉగ్ర మూకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతమొందించి ప్రతీకారం తీర్చుకున్నారని, దాయాదులు మరోసారి భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చావుదెబ్బ తీశారని అన్నారు. భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ధేశ భద్రత కోసం రాజీ లేని నిర్ణయాలు తీసుకోవడమని తెలిపారు. ధేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా బలిదానం చేసిన అమర జవాన్ల కుటుంబాలకు ధేశం యావత్తూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామస్థులు డాక్టర్ శ్రీను, చిదిమిల్ల రాములు, ముప్పిడి సోమయ్య, డాక్టర్ వెంకటమల్లు, మహమ్మద్ రఫీ, ముప్పిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా - సంబంధిత ఆధికారులతో సమీక్షించిన కలెక్టర్**



వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ఈనెల 26వ, తేదిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా సమర్థవంతమైన నిర్వహణపై సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వసరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హోమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతంలో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయిలో పరిశీలించి, మరమత్తులు చేపట్టాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు , అగ్నిమాపక నిరోధకాలు, తగినంత బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్, శ్రీనివాస్ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, పోలీసు ఎస్ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓకి వినతి పత్రం అందజేసిన టిఎస్ యుటిఎఫ్ సభ్యులు



కల్లూరు/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వేలో పాల్గొన్న ఇన్యూమరేటర్లు, డేటాఎంట్రీ ఆపరేటర్లకు అందవలసిన వేతనాలు వెంటనే అందజేయాలని ఆర్డీవో రాజేంద్ర ప్రసాద్ కు టీఎస్ యుటిఎఫ్ సభ్యులు శుక్రవారం ఆర్డీఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులు సర్వేను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు తగిన విధంగా పనిచేసి సకాలంలో సర్వే కంప్లీట్ చేశారు. ప్రభుత్వం ఇంతవరకు సర్వేలో పాల్గొన్న ఇన్యూమరేటరులకు వేతనాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో సర్వేలో పాల్గొన్న సిబ్బందికి వేతనాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టి ఎస్ యూ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కె. విజయకుమార్, కార్యదర్శులు వాంగ శ్రీనివాసరెడ్డి, గుర్రాల సుధీర్, వి. అశోక్, తిరుపతమ్మ, యన్నం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కారానికి 20 కోట్లు

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): విద్యుత్ సమస్య పరిష్కరించడానికి నారాయణ్ పూర్, చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీకి 20 కోట్ల రూపాయల నిధులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో విద్యుత్ అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. ప్రాధన్యత క్రమంలో విద్యుత్ పనులు మొదలు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా లోవోల్టెజ్ సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ సుధీర్ బాబు, చౌటుప్పల్ డిఈ విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ చిలకూరు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష బీమా యోజన చెక్కు అందజేత

**- ఎస్బిఐ రీజినల్ మేనేజర్ లింగస్వామి**



తల్లాడ/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పొన్నెబోయిన నరసింహారావు (19) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపద్యంలో శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తల్లాడ బ్యాంకులో సురక్ష బీమా యోజన లైఫ్ ఇన్సూరెన్స్ కు చెల్లించుకున్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబ సభ్యునికి సురక్ష భీమా యోజన పథకం ద్వారా 2 లక్షలు చెక్కు మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ గోపగోని లింగస్వామి చేతుల మీదగా మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సురక్ష బీమాకు 20 రూపాయలు, జీవనజ్యోతికి 436 చెల్లించి 2 లక్షల ప్రమాద బీమాను పొందవచ్చని సూచించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న తల్లాడ మేనేజర్ ఫణి కుమార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, అకౌంటెంట్ భీమరాజు, క్యాష్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు, క్లర్క్ నాగరాజు, సురేష్, బోనాసి శ్రీనివాసరావు, నల్లగట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపులను ఎలా తక్కువ చూపెడతారు?

**- రాష్ట్రంలో మున్నూరు కాపుల సంఖ్య 18 శాతం**

**- ఆగ్రహం చెందుతున్న మున్నూరు కాపులు**



బోథ్/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగనన సర్వేలో మున్నూరు కాపులను తక్కువగా చేసి చూపెట్టడం పట్ల బోథ్ మున్నూరు కాపు పటేల్ సంఘం కార్యవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 18 శాతంగా ఉన్న మున్నూరు కాపులను నేడు తగ్గించి చూపెట్టడం పట్ల వారు ఆగ్రహం చెందుతున్నారు. రాష్ట్రంలో పలు కులాలను పెంచుతూ చూపెట్టిన ప్రభుత్వం, మున్నూరు కాపులు ఎందుకు తగ్గుతారని ప్రశ్నించారు. త్వరలోనే హైదరాబాద్ లో మున్నూరు కాపుల భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లెపూల శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి బోనగిరి కార్తీక్, ఉపాధ్యక్షులు మల్లెపూల మహేందర్, కోశాధికారి బారె గోవర్ధన్, సభ్యులు కట్ట భూమేశ్, కుమ్మరి పోత రెడ్డి, అల్లకొండా పోతన్న, సోమ శంకర్ తదితరులు ఉన్నారు.

# బర్డ్ ఫ్లూ ప్రజల్ని భయపెడుతోంది

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యక్రమాలు ఏవి?**



వరంగల్/ఫిబ్రవరి 14(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో అనారోగ్య సమస్యల పట్ల అవగాహన కార్యక్రమాలు ఎక్కడ చేస్తున్నారు? సీజనల్ వ్యాధులు సమీపించే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఫ్లెక్సీలు చేతపట్టుకుని గ్రామాల్లో పర్యటించేవారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తం కేవలం ఆయా కార్యాలయాలకు మాత్రమే పరిమితమైనారని వారిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన బదిలీల్లో భాగంగా అధికారులు మారారు. ఈ క్రమంలో గత సమస్యలపై ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులు ఆరా తీయాల్సిన అవసరం ఉంది. గతంలో ఎలాంటి పర్మిషన్స్ లేకుండా, క్లినిక్ లో ఏర్పాటు చేసుకొని, వారి స్వయంగా మందుల షాపులను నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో స్థానికంగా ఏర్పడిన కొన్ని సంఘటనలు కారణంగా ఈ సమాచారం ఇంతకుముందు డిఎంహెచ్ఓ ర్యాలయంలో పనిచేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ గోపాలరావు వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో పర్యటించి, సమస్య ఆత్మకమైన షాపులను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న షాపులను సీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతేకాకుండా గతంలో ఆర్ఎంపీ వ్యవస్థ కారణంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆర్.ఎం.పి చికిత్స కారణంగా ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన చోటు చేసుకుంది. ఇలాంటి పరిస్థితుల ప్రభావం ఏర్పడడమే కాకుండా బర్డ్ ఫ్లూ వైరస్ ప్రచారంలోకి వచ్చింది. చికెన్ కారణంగా ఈ వైరస్ వ్యాపించే ప్రమాదం ఉందని సూచనలు ప్రచారం అవుతున్నాయి. ఇప్పుడు ప్రస్తుతం వాతావరణ ప్రభావంతో దగ్గు, జలుబు, జ్వరం, లూజ్ మోషన్స్ వంటి తదితర సమస్యలు తాత్కాలికంగా ఏర్పడుతున్నాయి. ఈ సందర్భంలో అనేకమంది చికిత్స చేయించుకుంటున్నారు. ఇలాంటి క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎలాంటి ఆరోగ్య సూత్రాలను అవగాహన చేసే విధంగా ఏ కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య శాఖలో అధికారులు కేవలం కార్యాలయాలకు మాత్రమే పరిమితమై, వారి వద్దకు వెళితే తప్ప ఎలాంటి సూచనలు చేసే అవకాశం లేకపోయిందని వారిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. డిఎంహెచ్ఓ సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారు రానున్న ప్రమాదకర పరిస్థితులపై అవగాహన కలిగి ఉండే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో తెలియాల్సిన అవసరం ఉంది.

